ఈనాడు
epaper.eenadu.net

# మెట్రోలో బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల్లేవు

## హైకోర్టుకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలులో, రైల్వే స్టేషన్‌లలో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ఎలాంటి ప్రకటనలు లేవంటూ ప్రభుత్వం మంగళవారం హైకోర్టుకు నివేదించింది. బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు సంబంధించిన ఒప్పందాలపై విచారణ జరిపించాలని కోరుతూ న్యాయవాది ఎస్.నాగూర్ బాబు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. ప్రైవేటు, ప్రభుత్వ ఒప్పందంలో భాగంగా ప్రకటనలు జారీ తదితరాలన్నీ ఎల్ అండ్ టీకే చెందుతాయని ప్రభుత్వం హైకోర్టులో మెమో దాఖలు చేసింది. బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ఎలాంటి ప్రకటనలు జారీ చేయరాదంటూ జీహెచ్‌ఎంసీ లేఖ నేపథ్యంలో.. మెట్రో సానుకూలంగా స్పందించి ప్రకటనలు తొలగించిందని పేర్కొంది. ఈ పిటిషన్‌పై వేసవి సెలవుల తరువాత విచారణ చేపడతామంటూ ధర్మాసనం వాయిదా వేసింది.

Date : 30/04/2025 EditionName : GREATER HYDERABAD PageNo :